# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 06 మే, 2024 | పేజీలు : 4




బిఆర్ఎస్ భూస్థాపితం కావడం ఖాయం

మెయిన్‌లో...

# నాలుగు లక్షల మెజారిటీ ఖాయం



ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/నాంపల్లి :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నాలుగు లక్షల మెజార్టీతో గెలుపు ఖాయం అని మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి జనగర్జన ర్యాలీలో పాల్గొని సభా ప్రాంగణం ర్యాంప్‌పై వస్తుండగా ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన మాజీ సిఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. మాజీ సిఎం కేసీఆర్ జైలుకు వెళ్ళడం ఖాయం అని రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో మునుగోడు గడ్డమీద ఒక యుద్ధం జరిగిందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మునుగోడు అభివృద్ధి రాజగోపాల్‌రెడ్డి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్నర్ సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడగా పార్టీలో భారీ చేరికలు జరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, సినియర్ నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు శీలం జగన్మోహన్‌రెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకన్న గౌడ్, వెంకటయ్య, జగన్, కిరణ్, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు కో ఆప్షన్ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి రచ్చబండ ఏర్పాటు చేస్తా

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



మెయిన్‌లో...



# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : సిపిఐ

**ప్రజాపక్షం/గుండాల :** కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కురిసిన అకాల వర్షానికి ఐకేపి, పిఏసిఎస్ కేంద్రాలలో రైతులు తీసుకువచ్చిన ధాన్యం మొత్తం తడిసి ముద్దైన తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. గత 20 రోజులుగా రైతులు పండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద కు తీసుకువచ్చిన తరుణంలో అధికారులు సక్రమంగా స్పందించడకుండా తూకం వేసి వదిలేయడంతో అకాల వర్షానికి రైతులు తీసుకువచ్చిన పంట మొత్తం తడిసి రైతులను తీరని నష్టం వటిల్లిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుండి రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# ఇవిఎంల కమిషనింగ్ పరిశీలన

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్‌లో నిర్వహిస్తున్న ఈవీఎంల కమీషనింగ్ చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సామాగ్రి పంపిణి స్వీకరణ కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవీఎం, వీవీ ప్యాట్ల కమీషనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన పరిశీలించారు. ఈవీఎంల కమిషనింగ్ చేస్తున్న సందర్భంలో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయా అనే విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ ఆర్డీవో, ఆర్‌వో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్లు హరిబాబు, సురేష్, జవహర్, డీటీ కల్పన తదితరులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** రాత్రి వేళలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఇండ్ల పైన పడుకునే వారు ఇంటికి తాళాలు వేసుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మహిళలు రాత్రి వేళలో బంగారు ఆభరణాలు ధరించకుండా ఉన్నట్లయితే దొంగతనాలను అరికట్టవచ్చని అన్నారు. రాత్రి వేళలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేయాలని అన్నారు. శుభకార్యాలకు, టూర్‌లకు వెళ్ళేవారు డబ్బులు, బంగారంను బ్యాంక్‌లో భద్రపరుచుకోవాలని సూచించారు. ఎండలు 45 డిగ్రిలకు పైగా ఉంటున్నాయని మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్ళకుండా ఇంటి వద్ద ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితులలో వెల్లవలసి వస్తే టోపిలు, టవల్స్ తలకు కట్టుకోవాలని, మంచి నీరు, మజ్జిగ, పుచ్చకాయలను తీసుకోవాలని సూచించారు.

## పిడుగుపాటుకు గేదె మృతి



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామానికి చెందిన జక్కుల యాదయ్య అనే రైతుకు చెందిన పాడి గేదె ఆదివారం కురిసిన అకాల వర్షానికి పిడుగు పడి మృతి చెందింది. సుమారు 80వేల విలువ గల పాడి గేదె మృతి చెందడంతో రైతు యాదయ్య కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. రాష్ట ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతు యాదయ్య కు న్యాయం చేయాలని కోరారు.

## టిఎస్‌పి జిల్లా అధ్యక్షుడి నియామకం




**ప్రజాపక్షం/దేవరకొండ :** తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా ముదిగొండ రామదాస్ నియామకం అయ్యారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్‌కుమార్ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటిలో నియామక పత్రాం అందజేశారు. నూతనంగా ఎన్నికైన రామదాస్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం దిశగా నిరంతరం పోరాడుతామని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన టిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్ కుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వగ్రె అంజిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సైదిరెడ్డి గెలుపుకై పని చేయాలి

**ప్రజాపక్షం/దేవరకొండ :** బిజెపి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిన వెంకట్ నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమోని రాములు తెలిపారు. ఆదివారం జరిగిన పట్టణ, మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, మండల అధ్యక్షులు సైదులు, ఓబిసి మోర్చా వెంకటేష్, భాస్కర్, మహిళా మెర్చా గీతారాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారతదేశ ప్రజలంతా సంఘటితమై ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్న కు ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలో ని హౌసింగ్ బోర్డ్ కాలనీ 10 26 వార్డులో ఆదివారం ప్రచారం నిర్వహిస్తూ ఆయన మాట్లాడారు. ప్రజలంతా ఓటు ద్వారా ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని మోడీ అమిత్ షా నిరంకుశ పాలనను అడ్డుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలు మధ్యతరగతి మైనార్టీ తగు న్యాయం చేస్తుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే పాంచ్ న్యా య పథకం ద్వారా పేద బడుగు బలహీన వర్గాలు అందరికీ తగు



న్యాయం జరుగుతుందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదాసు గోవర్ధన్ ఎండి అమనతుల్లా, రత్న రాజశేఖర్, సర్వేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్టెల్ టవర్ తొలిగించాలని ఎంఎల్ఎకు వినతి

**ప్రజాపక్షం/చండూరు :** మండల పరిధిలోని ఉడుతలపల్లి గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న ఎయిర్టెల్‌టవర్‌ను తొలిగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు ఆద్వర్యంలో ఆదివారం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని తన వ్యక్తి గత క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టవర్ ఏర్పాటు చేయడం వలన గ్రామంలోని చుట్టు పక్కల వారికి ట్రెడిషన్ ప్రభావం పడటం వలన ప్రమాదం ఉంటుందని దాని కారణంగా టవర్ నిర్మాణాన్ని వెంటనే తొలిగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సానుకూలంగా



స్పందించి సంబందిత అధికారులతో మాట్లాడి టవర్ నిర్మాణాన్ని తొలిగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి యాదగిరి, కావలి సురేష్, సింగం కృష్ణ , కావలి రామలింగం, కావలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపు కోసం సోషల్ మీడియా విస్తృత ప్రచారం నిర్వహించాలి

**ప్రజాపక్షం/చండూరు :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం సోషల్ మీడియా ద్వార విస్తృత ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. ఆదివారం చండూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చండూరు మండల సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో ఓంకారం ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను సోషల్ మీడియా ద్వార తెలియపర్చాలన్నారు. పేద ప్రజలు అనారోగ్యంతో బాదపడేవారికి ఆస్పత్రికిలో చికిత్స చేసుకుంటే పది లక్షల ఆరోగ్య శ్రీ, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల లోపు ఉచిత కరెంట్ , మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాల తో పాటు అగస్టు 15 లోపు రైతు 2లక్షల రుణమాఫీ పథకంను సోషల్ మీడియా ద్వార గ్రామాలలో ప్రచారం నిర్వహించాలని అన్నారు. చండూరు మండల సోషల్ మీడియా కోఆర్డీనేటర్ సీత రాహుల్ రాజ్ మాట్లాడుతూ చండూరు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు సోషల్ మీడియా కృషి చేస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, ఎస్.మహేష్, పర్వతం మహేష్, ఖలీల్, కావలి శేఖర్ , జనగాం ప్రవీన్, కె.శశి, ఎస్.చందు తదితరులు పాల్గొన్నారు.

## సైదిరెడ్డిని గెలిపించాలి

**ప్రజాపక్షం/డిండి :** నల్గొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోడీ, బిజెపి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా సహకారాన్ని అందిస్తుందని అన్నారు. రైతులకు, కార్మికులకు, కూలీలకు అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతానికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్షంగా నిధులను అందిస్తూ గ్రామాల అభివృద్ధికి దోహద పడుతుందని అన్నారు. మోడీ ప్రధానిగా ఉంటేనే దేశం మరింత ముందుకెలుతుందని అందు కోసం నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డిని బిజెపి కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు

## రఘువీర్‌రెడ్డి గెలుపుకై ప్రచారం



**ప్రజాపక్షం/డిండి :** నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపుకై ఆదివారం డిండి మండలంలోని ప్రతాప్‌నగర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల ఫలితంగా అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించాలని కోరారు. రఘువీర్‌రెడ్డి విజయం కోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు శాంతి, గణేష్, మధుసూధన్, నిరంజన్, లాలు, కళానందం, పత్య, ఇద్దిరాములు, లక్ష్మ య్య, చిన్న నిరంజన్, బాబు, కిషన్, నగేష్, లోక్య తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ఆవు మృతి




**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మండలంలో గత వారం రోజుల నుండి ఎండవేడిమి ఆల్లడుతున్న ప్రజలు ఆదివారం సాయంత్రం వాతావరణం చల్లబడింది. నిన్న సాయంత్రం ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. మండల పరిధిలోని ఉడుతలల్లి గ్రామంలో బుషిపాక ఉషెన్ అనే రైతుకు చెందిన పాలు ఇచ్చే ఆవు పిడుగు పడటంతో చనిపోయింది. ఆవుకు చిన్న దూడ ఉండటంతో తన తల్లి దగ్గరికి వచ్చి అరుస్తూ ఉండటంతో రైతు కన్నీరు పెట్టుకున్నారు. ఆవు మృతి చెందడంతో రైతు జీవనోపాధి కోల్పోయాడని ,రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ కొరిమి అలివేలు ఓంకారం కోరారు. ఈదురు గాలులతో కస్తాల గ్రామంలో ఓ ఇంటిపై కూలిపోయింది.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎంఎల్ఏ బాలునాయక్ కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తెలంగాణకు ఇవ్వాల్సిన విభజన హామీల్లో ఒక్కటి కూడా నేరవేర్చలేదని అన్నారు. కేంద్రంలో మరల బిజెపి ప్రభుత్వం వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని రానున్న 8 రోజులు రాత్రి, పగలు కష్టపడి నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కుందురూ రఘువీర్‌రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, ఎంపిపి పార్వతి, జెడ్పిటిసి బుజ్జి, సిరాజ్‌ఖాన్, బద్యు, సర్వయ్య, లక్ష్మ ణ్, హరికృష్ణ, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు గుర్తుకు ఓటు వేయండి



**ప్రజాపక్షం/వేములపల్లి :** పార్లమెంటు ఎన్నికలలో బిఎస్‌పి అభ్యర్థి ఇరిగినేని అంజయ్యకు ఓటు వేసి గెలిపించాలని మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు పుట్టల దినేష్ అన్నారు. మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఆదివారం ప్రతి ఇంటికి తిరుగుతూ బిఎస్‌పి పార్టీ ఏనుగు గుర్తును చూపిస్తూ గత పది సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ కానీ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గానీ ప్రజల కోసం చేసింది ఏమీ లేదన్నారు. కోట్ల రూపాయలను పెట్టుబడి దారులకు దోచిపెడుతూ దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. అలాంటి పార్టీలను తరిమికొట్టాలంటే సమసమాజ నిర్మాణం కోసం పాటుపడుతున్న బిఎస్‌పి పార్టీకి ఓటు వేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కత్తి నాగబాబు, వినయ్, గాలిబ్, రంజిత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/చింతపల్లి :** దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరు దైవ భక్తిని కల్గి ఉండాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మోదుగుల మల్లేపల్లి కుర్మాచల సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆయన పాల్గొని స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డిని ఆలయ కమిటీ ఘనంగా శాలువతో సత్కరించింది. అనంతరం కంకణాల మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని, యాదాద్రి లాంటి మహా పుణ్యక్షేత్రాలను పునర్నిర్మిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యం.మల్లేపల్లి మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య, బిసి సెల్ మండల ఆధ్యక్షుడు అండేకార్ అశోక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య, బాదేపల్లి నిరంజన్, బోరిగం బాలకృష్ణ, సిమర్ల శ్రీను యాదవ్, సైదులు, అబ్బయ్య, రాములు, సైదులు, అమర్నాథ్, శేఖర్, మహేందర్, హన్మంతు, జంగయ్య, నాగేష్, ఆంజనేయులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** నల్లగొండ పార్లమెంట్ స్థానానికి సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కార్యకర్తలను కోరారు.ఆదివారం మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో జరిగిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంలో ఉన్న బిజెపి తన అధికారాన్ని నిలుపుకోవడానికి మతంపై రాజకీయాలు చేస్తోందని ఈ విధానం దేశానికి ప్రమాదమని ఆయన అన్నారు.దేశ సంపదను పెంచకపోగా ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు ప్రైవేట్ సంస్థలన్నింటిని ప్రభుత్వపరం చేసి దేశాన్ని ఆర్థికంగా లాభాలలో నడిపించిందన్నారు.బిజెపి ప్రభుత్వం మాత్రం ఆ సంస్థలన్నింటిని తనకు అనుకూల మైన అంబానీ,ఆదానీలకు దారాదత్తం చేసి దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఆయన అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడాలంటే ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకరావాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉన్నదన్నారు.సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు అంబటి వెంకటరెడ్డి, దైద యేసు పాదం,మాతంగి వెంకన్న,కొమ్ము కృష్ణయ్య,ప్రేమ నందం,బంధు రామయ్య,రాంబాబు,అబంటి గోవిందారెడ్డి,కర్నె సైదిరెడ్డి,సంజీవరెడ్డి, తాళ్ల తిరపయ్య, మచ్చా వీరస్వామి, నందిపాటి కాశయ్య పాల్గొన్నారు.



### 6న కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించబడిన శ్రీకోదండ రామాలయంలో ఈ నెల 6న సోమవారం 16 రోజుల పండుగ మహోత్సవం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## బిజెపి, బిఆర్ఎస్‌ను ఓడించాలి

**ప్రజాపక్షం/చివ్వెంల :** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని జన సమితి పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ సుమన్ నాయక్ ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని వాల్యాతండలో జనసమితి కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీకి మద్దత్తుగా ప్రచారం నిర్వహించి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ కాంగ్రెస్‌కు మద్దత్తు ఇచ్చిందని చెప్పారు. బిజెపి, బిఆర్ఎస్‌లు కుమ్మక్కయ్యాయని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భావసింగ్, అభిరామ్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డి ప్రచారంను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలో సోమవారం నిర్వహించే నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంను విజయవంతం చేయాలని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి మండల కేంద్రం నుండి భారీ మెజార్టీ ఇవ్వాలని అన్నారు. దేశంలోనే అత్యధిక మెజార్టీతో మన ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించి రికార్డు నెలకొల్పాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని కోరారు.

# పేటలో భారీ వర్షం... పలు చోట్ల పిడుగుపాటు

విద్యుత్ సరఫరా నిలిపివేసిన అధికారులు



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట జిల్లాలో పలు చోట్ల ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక పక్కా గాలిదుమారం, ఉరుములు మెరుపులతో అర్ధగంటపాటు ఆగకుండా వర్షం దంచికొట్టింది. సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ పరిధిలోని పెన్‌పహాడ్, చివ్వెంల, ఆత్మకూర్ ఎస్, సూర్యాపేట రూరల్, తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి, నూతనకల్, మద్దిరాల, అర్వపల్లి, తుంగతుర్తి మండలాల్లో గాలిదుమ్మతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్డు సమీపంలో తాటిచెట్టుపై పిడుగుపడి మంటలు చెలరేగాయి. గాలి దుమారంతో కూడిన వర్షం పడడంతో ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేశారు. పలు చోట్ల విద్యుత్ లైన్లు తెగిపోయాయి. చెట్లు నెలకొరిగి పలుచోట్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.

# బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించాలి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** భావితరాలకు బ్రతుకు భరోసానిచ్చే భారత రాజ్యాంగ విలువలను కాపాడే ప్రజాస్వామ్యానికి జీవం పోసే రాజకీయాలను తెస్తున్న ఇండియా కూటమి గెలుపు ఇవాళ అందరికీ అవసరం ఉందని అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో టీజేఎస్ రాష్ట్ర కమిటీ ప్రచురించిన మతోన్మాద బిజెపి , నియంత బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలనే కరపత్రము ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి 2014 ఎన్నికలలో 100 స్మార్ట్ సిటీలు కట్టించి ఆ స్మార్ట్ సిటీలలో 100 ఫ్యాక్టరీలు పెట్టించి సంవత్సరానికి రెండు కోట్ల హిందూ యువకులకు ఉద్యోగాలు ఇస్తానని మోడీ అన్నారు. 2024 వచ్చేసరికి అవన్నీ పక్కన పెట్టి మన హిందువుల పిల్లల పుస్తకాల ఫీజులపై 18 శాతం జీఎస్టీ పన్ను వసూలు చేస్తూ చివరికి మనం తినే బియ్యం ,పప్పు ధాన్యాలపై ,చచ్చిన శవానికి కప్పే గుడ్డపై కూడా 18 శాతం జీఎస్టీ పన్ను వసూలు చేసి ప్రజలను దివాలా తీసిన మోడీ ఆర్థిక నిర్వహణ వైఫల్యం చెంది, ఓట్ల కోసం విద్వేషాలను రెచ్చగొడుతున్నాడు. ఎన్నికలో బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించి నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి క్రాంతి కుమార్, ధీరావత్ వీర నాయక్, కర్నే కంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు బిజెపి ప్రచారం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** నల్గొండ పార్లమెంట్ భాజపా అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కొరకు బిజెపి రాష్ట్ర నాయకులు కేతావత్ లాలునాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వద్య తండా, కారోబార్ తండా పోలింగ్ బూత్ లలో ఆదివారం గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి భాజపా 400 సీట్ల కు పైగా సాధించి ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గడప గడపకు కరపత్రాలను అందజేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ మాజీ కన్వీనర్, అసెంబ్లీ కో ఆర్డినేటర్ నక్క వెంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షులు వరికుప్పల వెంకటయ్య, బూత్ అధ్యక్షులు నేనావత్ వస్త్రాం, నేనావత్ శివ, ఇస్లావత్ రమేష్ పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా భువనగిరి మండలం హన్మాపురం, మన్నేవారి పంపు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, జెడ్పిటిసి బీరు మల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నలమాస రమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, మాజీ ఎంపీపీ కేశపత్యం రమేష్, కంచ మల్లయ్య, సీనియర్ నాయకులు అతికం లక్ష్మీ నారాయణ, ఎద్దు సత్తిరెడ్డి, చందుపట్ల రాజేశ్వర్ రావు, బింగి జంగయ్య, సింగిరెడ్డి నర్సిరెడ్డి, సిల్వేరు మధు, మాజీ సర్పంచ్, అన్నుగంటి, వెంకటేష్, బోయిన పాండు, నాగపురి కృష్ణ, ఆముదాల రమేష్, సదునేని ఉపేందర్, పైళ్ళ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దైద లింగయ్య మృతి పార్టీకి తీరని లోటు

**ప్రజాపక్షం/మోతె :** కామ్రేడ్ దైద లింగయ్య మృతి పార్టీ తీరని లోటని యుసిసిఆర్ఐ పార్టీ జిల్లా నాయకులు పోలేబోయిన ముత్తయ్య అన్నారు. మండలంలోని నామవరం గ్రామ మాజీ సర్పంచ్ దైద లింగయ్య(70) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతదేహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలేబోయిన నర్సయ్య మాట్లాడుతూ నామవరం గ్రామ సర్పంచ్‌గా ఆయన ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు పడిగ ఎర్రయ్య, తండు మల్సూర్, గోలి కృష్ణ, సుంకరి రమేష్ బాబు, పాలకూరి ఎల్లయ్యలు ఉన్నారు.

## ఘనంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త జన్మదిన వేడుకలు

**ప్రజా పక్షం/సూర్యాపేట టౌన్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త జన్మదిన వేడుకలను ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ చల్లా లక్ష్మీ కాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్య బిడ్డగా శ్రీనివాస్ గుప్త సమాజాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిలో ఆయన పాత్ర చెరగని ముద్ర అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, పబ్బతి వేణు, మిట్టపల్లి రమేష్, జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

## 44వ వార్డులో విస్తృతంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 44వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేశామని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ ముగియగానే మరో గ్యారంటీని అమలు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజా దర్బార్‌ను ఏర్పాటు చేసి ఐదు నిమిషాల్లో సమస్యకు పరిష్కారం చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్సూర్ భాయ్, నరేంద్రుని శ్రీధర్, ఎస్ దామోదర్ రెడ్డి, రిజ్వాన్, బందారు కృష్ణ, మధుకర్ రెడ్డి, వెంకటరమణ, జమాల్, చుక్క రాములు, కృష్ణారెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అత్యధిక ఎంపి సీట్లు గెలవడం ఖాయం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లు గెలవడం ఖాయమని నియోజకవర్గ పార్లమెంట్ ఇంచార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు.బిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలవాలని ఆదివారం పట్టణంలోని విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో నరసింహారెడ్డితో పాటు బిఆర్ఎస్ పట్టణ నాయకులు ప్రత్యేకలు పూజలు నిర్వహించినంతరం మొదటి వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన హామీలను మరచిపోయిందన్నారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ప్రజలు కష్టాలు నెరవేరాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో బెల్లంకొండ అమర్‌గౌడ్,జక్కుల నాగేశ్వర రావు,నగేష్‌రాథోడ్,కోల శ్రీనివాస్, చంద్రమౌళి,నర్సింహారావు, నాగార్జున,దుర్గా,అంజి పాల్గొన్నారు.

# కృషి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి క్రీడల శిక్షణ ప్రారంభం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని డి రేపాక గ్రామంలో కృషి యూత్ కల్చరల్ అసోసియేషన్ మరియు ఉన్నఊరు కన్నతల్లి సామాజిక చైతన్య సేవా సంస్థ ఆధ్వర్యంలో వేసవి క్రీడల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కృషి యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపతినర్సయ్య, వ్యవస్థాపక సభ్యులు ముక్కాముల లింగమల్లు, సుధ గాని వెంకటయ్య మాట్లాడుతూ ఈ కాలంలో యువకులు సోషల్ మీడియాలో ఉంటూ క్రీడల్లో ముందంజలో ఉండ లేకపోతున్నారు. ఒకరికి ఒకరికి సంబంధం లేకుండా పోతుందని మా కృషి యూత్ ఈ సమ్మర్ క్యాంపు ద్వారా యువకులు క్రీడల్లో పాటల్లో రాణించి అందరితో కలిసి పోయేలా చేస్తుంది అని ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో కృషి యూత్ క్లబ్ సీనియర్ సభ్యులు ముక్కాముల మనోజ్ కుమార్, మొల్లాపురి వీరన్న, సూరారం నరేష్, భూపతి నరేష్, ప్రశాంత్, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలంలోని పంతంగి, చిన్న కొండూరు, నేలపట్ల,తాళ్ళ సింగారం గ్రామాల చెందినబిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూదల అశోక్ గౌడ్, నాయకులు బొడిగె ఉపేందర్, బోయ రవీందర్, మాదగోని ఎల్లయ్య, ఆనగంటి ఆణిముత్యం, నామ యాదగిరి, నాగేష్, మస్తాన్, దేప అంజిరెడ్డి, ప్రభాకర్, తీగుళ్ళ రాజు, సుర్వి అంజయ్యలతో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ కుంభంను కలిసిన దశరథ



**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డిని ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మేలును వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, బిక్షపతి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యులను కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించిందని కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి శివారులో ఉన్న దీప్తి హోటల్‌లో పార్లమెంటు నియోజకవర్గ స్థాయి ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వందరోజులలోపే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. రాబాయే రోజులలో ఆర్యవైశ్యులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులను పట్టించుకోలేదన్నారు. కెసిఆర్ నియంత పాలన ప్రజలు తరిమి కొట్టారు. అదేవిధంగా కేంద్రంలో కూడా నరేంద్ర మోడీ పాలనను తరిమికొట్టాలన్నారు. మోడీ ప్రధాన మంత్రి అనే స్థాయిని మర్చిపోయి గుజరాత్ మోడల్ అని మోడీ గుజరాత్‌కి ముఖ్య మంత్రిగా వ్యవహరిస్తున్నాడన్నారు. సామాన్య ప్రజల సమస్యలు ఏమిటో నాకు అవగాహన ఉందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమర వాది లక్ష్మీనారాయణ, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల రామ కృష్ణ, సీనియర్ నాయకులు పిసిసి నెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, బాల లక్ష్మి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి నియోజకవర్గస్థాయి ఆర్యవైశ్య సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్‌సి విభాగం భువనగిరి నియోజకవర్గస్థాయి సమావేశం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం దళిత సంఘాల సమావేశం పట్టణంలోని బైపాస్ వద్దగల న్యూ దీప్తి సమావేశ మందిరంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎస్సీల అభివృద్ధికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ రాజ్యంలోనే దళితుల అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ దళితులు వేరు కాదని దళితులంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే రిజర్వేషన్లను కాపాడుకోవాలంటే కుల మత తత్వ పాలన పోవాలంటే రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని దళితుల అభ్యున్నతికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన దళిత డిక్లరేషన్ అమలు కోసం కాంగ్రెస్ పార్టీ పక్షాన కట్టుబడి ఉన్నామని దళితులంతా మతతత్వ బిజెపి, ఆర్ఎస్ఎస్ మాయలో పడకుండా వారు చేసే తప్పుడు ప్రచారంలో భాగంగా మోసపోకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శులు పోత్నక్ ప్రమోద్ కుమార్, బాలలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, డి.రాములు, ఎస్సీ సెల్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ నాగారం శంకర్, పిసిసి సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, టివిఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్, దళిత సంఘాల నాయకులు బుగ్గ మైసయ్య, యాదయ్య, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, పడిగల రేణుక ప్రదీప్, పట్టణాల ఎస్సి విభాగం నాయకులు దళిత సంఘాల నాయకులు మెంట సురేష్, ఎర్ర శ్రీరాములు, చుక్క సామి, కోట స్వామి, తోర్తి సురేష్, బింగి శీను, పోచంపల్లి బాల నరసింహ, సన్నాయిల రఘు, చిలుకా కిష్టయ్య, చిప్పలపల్లి సోమన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కుర్చీ కోసమే అబద్ధాల హామీలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ముఖ్యమంత్రి కుర్చీ కోసమే కాంగ్రెస్ పార్టీ అబద్ధాల హామీలు చెప్పి అధికారంలోకి వచ్చారని బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్, విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం దేశ్ ముఖి, పిల్లాయిపల్లి, జగత్పల్లి, పెద్దగూడెం, జూలూరు, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి, గోస్ కొండ, ఇంద్రియాల, రాంలింగంపల్లి, శివారెడ్డిగూడెం, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, దంతూరు, కనుముకుల, జిబ్లక్ పల్లి, దోతిగూడెం, అంతమ్మగూడెం, బీమనపల్లి, మోహన్ నగర్, జలాల్ పురం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక కార్నర్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం దిశా నిర్దేశం చేసి వ్యూహాలు రచించారు.అనంతరం పోచంపల్లి మున్సిపల్ పట్టణంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ నిర్వహించారు.

# రుణమాఫీకి డెడ్‌లైన్ పెట్టడం శుభసూచికం

**ప్రజాపక్షం / మోటకొండూర్ :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలు అమలు చేయడంతో పాటు ఆగష్టు 15న రైతులకు 2 లక్షల వరకు ఋణమాఫీ ఏక కాలంలో అమలు చేస్తామని చెప్పడం శుభసూచికం అని మోటకొండూరు మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఋణమాఫీ మాదిరిగానే రైతు బంధు, వరి ధాన్యం కోనుగోలు పై క్వింటాలుకు 5 వందల రూపాయల బోనస్‌లపై స్పష్టమైన హామీ ఇచ్చి రైతులకు బరోసా కల్పించాలని, రైతులందరు కాంగ్రెస్ పార్టీకీ, సియం రేవంత్ రెడ్డికి ఋణపడ ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

# పిడుగుపాటుకు ఎద్దు మృతి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని నేడు కురిసిన గాలి వానలతో వర్షానికి పిడుగుపాటుకు గుజ్జ గ్రామానికి చెందిన చాపల వెంకటేష్ అనే రైతు రెండు ఎద్దు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. సుమారు వీటి ధర ఒక రూ.లక్ష యాభై వేలు ఉంటుందని, వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతుకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకై ప్రచారం



**ప్రజాపక్షం/ రామన్నపేట :** భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేపట్టారు. ఆదివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ వెనుక భాగం నుంచి క్రిస్టియన్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రామన్నపేటను తిరిగి నియోజకవర్గంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఆరోగ్య శ్రీ రూ.10లక్షలు, ఆగస్టు 15నాటికి రూ.2లక్షల రుణమాఫీ, ఇల్లు లేని వారికి ఇండలు రేషన్‌కార్డులు అందచేస్తామన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దీన్, మాజీ సర్పంచ్ శిరీషపృధ్వీరాజ్, ఎంపీటీసీలు మహమ్మద్ రేహాన్, వనం హర్షిణి, పీసీసీ అధికార ప్రతినిధి మేడి రవి చంద్ర, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, జెల్లా వెంకటేశం, మహమ్మద్ నాసర్, సాల్వేరు లింగం, మీర్జా బషీర్, అక్రమ్, వెంకటేశం, లక్ష్మణ్, అబ్రహంకుమార్, సుధాకర్, గురుకు శివ, మేడి శంకరయ్య, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, గోదాసు శ్రీను, సంతోష్‌కుమార్, రిజ్వాన్, రవీందర్, అజార్, మహేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని.. మాట తప్పిన మోడీ

**ప్రజాపక్షం/ఆలేరు :** ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పిన నరేంద్ర మోడీని కేంద్రంలో గద్దె దింపాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డెమాను విప్లవ కుమార్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని జంగాల బస్తి ప్రాంతంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జాంగిర్ ను గెలిపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని పది సంవత్సరాలు అవుతున్న యువతకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ప్రభాకర్, నరేష్, ఉపేందర్, లక్ష్మి , అమీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ నరేష్, కురుమ సంఘం నాయకులు మహేందర్ యాదవ, సంఘం నాయకులు కారె రమేష్, మాజీ సర్పంచ్ సీత శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.